క్లుప్తంగా

అర్హులకు దళితబంధు ఇవ్వాలి



సిరికొండ: దళితబంధు పథకాన్ని అనర్హులకు కేటాయించారని, ప్రభుత్వం స్పందించి అర్హులకు కేటాయించాలని దళితులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం వారు ప్రధాన రహదారిపై బైఠాయించారు. స్థానిక ప్రజాప్రతినిధులు అర్హులకు కాకుండా అనర్హులకు దళితబంధు ఇచ్చారంటు వారు ఆరోపించారు. ఆందోళనకారులకు కాంగ్రెస్ నాయకులు జగన్, సంతోష్‌నాయక్, శ్రీధర్, జీవన్, బుచ్చన్న, జయరాం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.

రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి



సిరికొండ: రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రభుత్వ క్రీడా మైదానాలకు మంజూరైన స్పోర్ట్స్ కిట్లను, మహిళలకు బతుకమ్మ చీరలను జగన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. ఎంపీపీ సంగీతరాజేందర్, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, వైస్ ఎంపీపీ రాజన్న, మంజుల, గంగారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



ఇందల్వాయి: దళితుల అండతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వారిని మోసం చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి విమర్శించారు. దళితబంధులో అన్యాయానికి గురైన సిర్నాపల్లి దళిత కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించారు. దళితులు మరోసారి బీఆర్ఎస్‌ని నమ్మవద్దని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అప్పుడు దళితులందరి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఎల్‌బీసీ గంగాధర్, వెంకట్‌రెడ్డి, సుధాకర్, బాడ్సి గంగారెడ్డి, ఆశిష్, కరుణాకర్ ఉన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కోడూరు స్వామిని నియమించినట్టు జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. నగరంలో కేర్ డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు నియామకపత్రం అందజేశారు. నాయకులు నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, దేవేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె విరమణ



నిజామాబాద్‌నాగారం: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గురువారం సమ్మెను విరమించారు. ఈమేరకు వారు గురువారం ఐసీడీఎస్ పీడీ రసూల్‌బీకి సమ్మె విరమించినట్లు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం సమ్మె విరమిస్తేనే సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలపడంతో సమ్మె విరమించి విధుల్లోకి వెళుతున్నట్లు అంగన్‌వాడీలు తెలిపారు. సిబ్బంది స్వర్ణ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నేడు నగరానికి కమలానంద భారతిస్వామీజీ రాక

నిజామాబాద్ సిటీ: నగరానికి శుక్రవారం విజయవాడ గన్నవరం శ్రీ భువనేశ్వరీ పీఠాధీశ్వరులు కమలానంద భారతీ స్వామీజీ రానున్నారని జెండా బాలాజీ మందిరం వారసులు అజయ్ సంగ్వాయి ఒక ప్రకటనలో తెలిపారు. జెండా బాలాజీ జెండాను, ఉత్సవ మూర్తులను దర్శించుకునేందుకు స్వామీజీ నేడు సాయంత్రం పూలాంగ్ వాగు వద్దకు విచ్చేస్తున్నారన్నారు. భక్తులందరూ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

కులవృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో కుల సంఘాల భవనాల నిర్మాణాలకు భూమిపూజ



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



నగరంలో కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: కులవృత్తుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని ఇంద్రపూర్‌లో గురువారం ఆయన యాదవ సంఘం భవనం, వినాయక్ నగర్‌లో కురుమ సంఘం భవనాల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గొల్ల, కురుమ కులస్తులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెపిల్లల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే నగరంలోని వంజరి సంఘం నిర్మాణానికి, గాజుల్‌పేట్ గురుద్వార్ వద్ద గల సిక్కు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మేయర్ నీతూకిరణ్, సుజిత్‌సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, సత్యప్రకాష్, మల్లేష్‌యాదవ్, సాధు, సాయివర్ధన్, కార్పొరేటర్లు మాయవార్ సవిత రాజు, మాస్టర్ శంకర్, మాయవార్ సాయిరాం, కరిపే రాజు, సత్యం, గంగాధర్,

ప్రెస్‌క్లబ్ భవనానికి..

నగరంలోని ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ పనులకు అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. నూతన ప్రెస్‌క్లబ్ భవనాన్ని రూ.కోటి నిధులతో నిర్మిస్తున్నమన్నారు. ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యతగా జర్నలిస్టులకు కూడా న్యాయం చేస్తానన్నారు. మేయర్ నీతూకిరణ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బైర్ల శేఖర్, చొక్కం రాజలింగం, కోశాధికారి సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజ్‌కుమార్, ఐజేయు జిల్లా అధ్యక్షుడు సంజీవ్, రామకృష్ణ, నర్సయ్య, ప్రమోద్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

రూరల్‌లో మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



సుద్దులంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవర్ధన్

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): సీఎం కేసీఆర్ సహకారంతో రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నానని, ఈ విషయాన్ని గమనించి రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి తనను ఆశీర్వదించి, గెలిపించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. మండలంలోని సుద్దులం గ్రామంలో రూ.6.65కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కేటీఆర్‌ను సీఎం చేయాలనుకుంటే సీఎం కేసీఆర్‌కు మోదీ అనుమతి, మద్దతు అవసరం లేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉందని, ఇక్కడ కాంగ్రెస్, బీజేపీల పప్పులు ఉడకవన్నారు. అనంతరం 32 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి చెక్కులు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చింత శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, దాసరి లక్ష్మీనర్సయ్య, సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ లక్కం రాంరెడ్డి, ఎంపీటీసీ గోదావరి తదితరులు పాల్గొన్నారు.

నేడు ధర్పల్లికి మంత్రి హరీష్ రావు రాక..

ధర్పల్లి: రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి నేడు ధర్పల్లికి రానున్నట్లు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. మండల కేంద్రంలో రూ.33.15 కోట్లతో చేపట్టే 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, రూ.6.5 చేపట్టి సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను ఆయన, మంత్రి ప్రశాంత్ రెడ్డితో కలిసి ప్రారంభిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఎమ్మెల్యే, అధికారులతో కలిసి మండల కేంద్రంలో హెలిప్యాడ్ స్థల పరిశీలన చేశారు. అనంతరం ధర్పల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, ఏపీఎం సునీత పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ





డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు.. సీతాయిపేట్‌లో..

డిచ్‌పల్లి/ధర్పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/మోపాల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో మహిళలకు గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దసరా కానుకగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.



జక్రాన్‌పల్లిలో..



గుండారం గ్రామంలో..



మంచిప్ప గ్రామంలో..

ఆశా వర్కర్ల కలెక్టరేట్ ముట్టడి

ఖలీల్‌వాడి: జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌ను గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) నాయకులు, ఆశావర్కర్లు ముట్టడించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆశావర్కర్లు చేపట్టిన సమ్మెలో భాగంగా వారు ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 ఇవ్వాలని, 16నెలలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ బకాయిలను చెల్లించాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రతినిధులు గైని రాజమణి, నన్నేసాబ్, రాములు, కృష్ణ, రేణు క, సుకన్య, భాగ్య, నర్స, లలిత, వహీదా పాల్గొన్నారు.

సారూ.. మాగోడు పట్టించుకోరూ!



నిజామాబాద్‌నాగాం: శ్రీరాంసాగర్ జలయాశం కింద భూములు కోల్పోయిన నిజామాబాద్, నిర్మల్ జిల్లాల కుటుంబాలకు సంబంధించిన వారసులు మళ్లీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. గురువారం నగరంలోని పాత కలెక్టరేట్ ప్రాంతంలో 'సారు మాగోడు పట్టించుకోరూ!' అంటే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఏళ్ల తరబడిగా పోరాటం చేస్తున్న తమకు న్యాయం చేయలేదని వారు ఫ్లెక్సీలో పేర్కొన్నారు. 1986లో ఎస్సారెస్పీ నిర్వాసిత కుటుంబాల వారసులకు ఉద్యోగాలు ఇవ్వలంటూ అప్పటి ప్రభుత్వం జీవో 98ను విడుదల చేసింది. వీరికి వయస్సు పరిమితి సైతం లేదంటూ ప్రభుత్వం 266 జీవోను ఇచ్చింది. ఇందుకుగాను ప్రభుత్వం కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎస్సారెస్పీ ఎస్ఈతో త్రిసభ్య కమిటీ వేసింది. సదరు జీవో మేరకు 24 కాలం ప్రొఫార్మా ఉన్న వారు ఉద్యోగాలకు అర్హులుగా పేర్కొన్నారు. ఇందులో 50 శాతం మందికి ఉద్యోగాలు ఇచ్చారు. మిగిత వారికి ఉద్యోగాలు ఇవ్వలేదు. ఈ క్రమంలో 2016లో నిర్మల్, నిజామాబాద్‌కు చెందిన 30 మంది కోర్టుకు వెళ్లారు. కోర్టు అనుకూలంగా తీర్పు వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిర్వాసితులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు 2020 డిసెంబర్ 28న ప్రభుత్వం జీవో 45 విడుదల చేసింది. అయిన ఉద్యోగాలు రాలేదు. ఆగస్టు 22న ఎన్టీఆర్ చౌరస్తా ఫ్లెక్సీ ఏర్పాటుచేసి నిరసన తెలిపారు. మళ్లీ గురువారం అదే ఫ్లెక్సీని పాత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎస్సారెస్పీలో భూముల కోల్పోయిన మాలాంటి నిర్వాసితులకు ఉద్యోగాలు ఇప్పించాలని ఎస్సారెస్పీ అధ్యక్షుడు నాగభూషణం గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. సీఎం కేసీఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

పంటపొలాల పరిశీలన

బోధన్: సాలూర మండలంలోని తగ్గెల్లిగ్రామ శివారులో గురువారం రుద్రూర్ కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వివిధ పంటపొలాలను పరిశీలించారు. సోయాచిక్కుడు, పత్తి పంటలను పరిశీలించి, సస్య రక్షణకు రైతులకు పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తలు శ్వేత, విజయ్, లిఖిత పాల్గొన్నారు.

జీపీలకు నిధులు మంజూరు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని పలు గ్రామాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని, వెంటనే నిధులను మంజూరు చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అనుష ప్రేమ్‌దాస్ నాయక్, జెడ్పీటీసీ సుమలతరెడ్డి అధ్యక్షతన రూరల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులు సర్పంచులు అడిగిన పశ్నలను నివృత్తి చేశారు. పంచాతీలకు నిధులు రాకపోవడంతో గ్రామాల్లో పంచాతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వలేకపోతున్నామని విద్యుత్ బిల్లులు భారంగా మారాయని సర్పంచులు వాపోయారు. సంబంధిత అధికారులు సత్వరమే పంచాతీలకు రావలసిన ఎస్ఎఫ్‌సీ, 14 ఫైనాన్స్ నిధులు మంజురుకు కృషి చేయాలని అధికారులకు విన్నవించారు. రేషన్ దుకాణాల్లో ఈకేవైసీ డిసెంబర్ వరకు ఎప్పుడైన చేసుకోవచ్చని నాయబ్ తహసీల్దార్ సమాధానం ఇచ్చారు. గృహలక్ష్మి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేపట్టలేదని పలువురు ఎంపీటీసీలు ఎంపీడీవోతో వాగ్వాదానికి దిగారు. ఎంపీడీవో మల్లేష్, ఎంపీవో మధురిమ, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు పాల్గొన్నారు.

పదోన్నతులతోకూడిన బదిలీలు చేపట్టాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వం పదోన్నతులతో కూడిన బదిలీలను వెంటనే చేపట్టాలని డీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతన్ మాట్లాడుతూ.. కోర్టు వివాదాలకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. నాయకులు రాజన్న, గంగాధర్, నాగరాజు, ఓమాజీ, పెంటన్న, దాసు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

స్నేహితుడి కుటుంబానికి చేయూత



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గంగాధర్ ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుడి మిత్రబృందం సిరికొండ జెడ్పీహెచ్ఎస్ 2003-04 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు గురువారం బాధిత కుటుంబానికి రూ.65,201 అందజేశారు. మిత్రులు గంగాధర్, శేఖర్, లక్ష్మీనారాయణ, రాజ్‌కుమార్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, సంతోష్, మారుతి, సతీష్, సురేందర్, నరేష్, శ్రీకాంత్, ప్రశాంత్, శోభన్, బాలకిషన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: జిల్లాస్థాయి కబడ్డీ టోర్నీలో నిజామాబాద్ అర్బన్ అండర్ 14 బాలురు స్థానం సాధించడంతో గురువారం జిల్లా ప్రయివేట్ పాఠశాలల అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు అజ్మత్‌ఖాన్, మీసాల ప్రశాంత్ నుడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నుడా చైర్మన్ క్రీడాకారులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడాపోటీల్లో రాణించి జిల్లాకు, అర్బన్ సంఘానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సంఘ ప్రతినిధులు సంజీవరెడ్డి, గజన్‌లాల్, వినోద్, మహేష్, మహిపాల్, సంతోష్, రంజిత్, రాజేందర్ పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి..

ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లె ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు చిన్నయ్యకు గురువారం పూర్వ విద్యార్థులు సన్మానించారు. పూర్వ విద్యార్థులు పులి సాగర్, నాగేష్,బాను చందర్,శ్రీనివాస్, రవిందర్ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో ప్రతిభ



ఇందల్వాయి: బాల్కొండలో ఇటీవల జరిగిన జోనల్ స్థాయి క్రీడాపోటీల్లో ఇందల్వాయి ఎస్టీ గురుకుల బాలికలు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ శ్రీలత పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థినులను గురువారం ఆమె అభినందించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: మహిళలు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు అధికారి రమేష్ తెలిపారు. నగరంలో మేఘా స్వయంసహాయక సంఘాలకు గురువారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళలు ప్రభుత్వం అందజేస్తున్న స్త్రీనిధి, ఇతర రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగలన్నారు. టీఎంసీ శోభ, సీఈవోలు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నిజామాబాద్‌అర్బన్: నాగారం 300 క్వార్టర్స్‌లోని జీపీఎస్ జెండాగల్లీ పాఠశాలలో గురువారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. క్లబ్ వైస్ చైర్మన్ ప్రేమలత, డిస్ట్రిక్ ప్రెసిడెంట్ పాండు సుజాత, ట్రెజరర్ ఎండల రజిని, అనిత, విద్యార్థులున్నారు.

దంత వైద్య శిబిరం



నిజామాబాద్ సిటీ: నగరంలోని పాములబస్తీ ఫతేగడ్ గురుద్వారా సాహెబ్ ప్రాంగణంలో పేదలకు గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, హ్యాపీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యురాలు అంకిత అగర్వాల్, వైద్యబృందం స్థానికులకు దంత పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు రాజేందర్, సభ్యులు దర్శన్ సింగ్ సోకి, గురుప్రీత్ సింగ్, శ్యామ్ అగర్వాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ నాయకులు శివ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, ఈ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే టీఎస్పీఎస్సీని రద్దుచేసి చేసి సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సునీల్, సాయికుమార్, ప్రమోద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆపరేటర్ల సమ్మె



సుభాష్‌నగర్: ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు చేపట్టిన సమ్మె గురువారం ఏడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు ధర్నాచౌక్‌లో వంటా-వార్పు చేసి నిరసన తెలియజేశారు. ఈ-పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ.. ప్రాజెక్టు మేనేజర్లకు, ఈ-పంచాయతీ కంప్యూటర్ల ఆపరేటర్లకు పేస్కేల్ అమలుచేసి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రతినిధులు ప్రసాద్, సురేష్, అనిల్, కిరణ్, సతీష్, ఉమా, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,200	వెండి (కిలో)	72,000
22 క్యారెట్స్	54,482	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	35
జిర్నిసుకాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	60
వంకాయ	50	70	బీట్‌రూట్	25	50
పాలకూర	60	80	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	35	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	35	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 మాడ్-2023-(తెలుగు)-10.35, 10.30 : స్కంద(తెలుగు)-1.20,7.25
800(తెలుగు)-4.25
జవాన్(తెలుగు)-4.30

స్క్రీన్-2 చిన్న(తెలుగు)-10.40,4.30
మాడ్-2023(తెలుగు)-1.40
జవాన్(హిందీ)- 7.20
మిషిన్ రాణిగంజ్(హిందీ)-10.30

స్క్రీన్-3 మామా మశ్చీంద్ర(తెలుగు)-10.30, 4.30, 10.30
రూల్స్ రంజన్(తెలుగు)-1.30,7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 మిషిన్‌రాణిగంజ్(హిందీ)-10.00, 10.25
మామా మశ్చీంద్ర(తెలుగు)-1.00
మాడ్(తెలుగు)-4.10
జవాన్(హిందీ)- 7.00

స్క్రీన్-2 స్కంద(తెలుగు)- 3.35
మామా మశ్చీంద్ర(తెలుగు)-7.05
మాడ్(తెలుగు)-10.15

స్క్రీన్-3 చిన్న(తెలుగు)-1.10
మిషిన్ రాణిగంజ్(హిందీ)-4.10
రూల్స్ రంజన్(తెలుగు)-7.10 10.30

స్క్రీన్-4 రూల్స్ రంజన్(తెలుగు)-10.00
మంత్ ఆఫ్ మధు(తెలుగు)-4.40
స్కంద(తెలుగు)-10.15

దేవి మాడ్(తెలుగు)-11.15 2.15
రూల్స్ రంజన్(తెలుగు)-6.00 9.15

నటరాజ్ 800

లలితామహల్ మామా మశ్చీంద్ర(తెలుగు)-11.15 6.15
చంద్రముఖి-02 (తెలుగు)-2.15, 9.15

విజయ్ స్కంద (తెలుగు)